





# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 23-12-2023 సంపుటి: 06 సంచిక: 102 పేజీలు: 8 వెల: రూ 3-00


# కోవిడ్ కొత్త వేరియంట్‌పై ముందస్తు చర్యలు



అమరావతి,డిసెంబర్22 ( విభారె) కోవిడ్ కొత్త వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెప్తున్నప్పటికీ ..ముందస్తు చర్యల పట్ల దృష్టిపెట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. అత్యంత బలంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను, విలేజ్ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యలకోసం అలర్ట్ చేయాలన్నారు. కొత్త వేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ స్టాఫ్‌కు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కొవిడ్ కొత్త వేరియంట్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్ జగన్ సమీక్ష నిర్వహించారు. కొవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరిస్తుందన్న సమాచారం నేపథ్యంలో సమీక్షించారు. జేఎన్-1 వేరియంట్‌పై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎంకు అధికారులు చెప్పారు. ఎలాంటి కాంప్లికేషన్స్ లేకుండానే ఈ కోవిడ్ వేరియంట్ సోకినవారు రికవరీ అవుతున్నారని అధికారులు తెలిపారు. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే కోలుకుంటున్నారని వెల్లడించారు. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని అధికారులు తేల్చారు. అయితే జేఎన్-1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని.. పాజిటివ్ వచ్చిన శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. కొత్త వేరియంట్లను గుర్తించ డానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయని చెప్పారు.గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నామని అధికారులు తెలిపారు. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయ న్నారు. ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నామని అన్నారు. పీఎస్ఏ ఎ÷-లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. అలాగే ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, డి-టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశామని, 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధంగా ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెప్తున్నారని సీఎం జగన్ తెలిపారు. ముందస్తు చర్యల పట్ల దఅష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. అత్యంత బలంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల

**వ్యాప్తి చెందకుండా దృష్టి సారించాలి**

**విలేజ్ క్లినిక్ వ్యవస్థను అప్రమత్తం చేయండి**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన**

**జెఎన్-1 వ్యాప్తిపై సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్ష**

వ్యవస్థను, విలేజ్ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యల కోసం అలర్ట్ చేయాలన్నారు. కొత్త వేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ స్టాఫ్‌కు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని తేల్చిన అధికారులు.. అయితే జేఎన్1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. పాజిటివ్ వచ్చిన శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం. కొత్త వేరియంట్లను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నాం. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధం చేస్తున్నాం. పీఎస్ఏ ఎ÷-లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అలాగే ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, డి?టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశాం. 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## ఏపీలో ఎస్సై ఫలితాలు విడుదల



విజయవాడ: ( విభారె) రాష్ట్రంలో ఎస్సై పోస్టుల ఫలితాలు శుక్రవారం వెల్లడయ్యాయి. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ ఫలితాలను విడుదల చేసింది. ఎస్సై పోస్టులకు మొత్తం 315 మంది ఎంపికయ్యారు. వీరిలో 102 మంది మహిళలు ఉన్నారు. సివిల్, ఏపీఎస్పీ విభాగాల్లో ఎస్సైల ఎంపిక జరిగింది.విశాఖ జోన్‌లో 50, ఏలూరు జోన్‌లో 105, గుంటూరు జోన్‌లో 55, కర్నూలు జోన్‌లో 105 మంది ఎంపియ్యారు. ఎస్సై పరీక్షల్లో గోనబోయిన మహిళల్లో లోగిస కృష్ణవేణి టాపర్‌గా నిలిచారు. త్వరలో ఎంపికైన వారికి సర్టిఫికెట్లు పరిశీలన, మెడికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ పేర్కొంది.

## ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ ఆఫీస్ కాకా పేరు మీదనే ఉంది: రేవంత్ రెడ్డి

హైదరాబాద్:( విభారె) )కాంగ్రెస్ఎంఎల్ఎలువినోద్‌కుమార్, వివేక్‌లు రామాయణంలో లవకుశులు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. డా. బిఆర్. అంబేడ్కర్ ఇనిస్టిట్యూట్‌లో గ్రాడ్యుయేషన్ డే జరుపుకుంటున్నారు. ఈ వేడుకకు సిఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కాలేజీలో కాకా విగ్రహాన్ని రేవంత్ ఆవిష్కరించిన అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.సరోజా వివేక్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతోందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో దివంగత మాజీ కేంద్రం మంత్రి వెంకటస్వామి కుటుంబం ముందు వరసలో ఉందన్నారు. కాకా వర్ధంతి రోజున గ్రాడ్యుయేషన్ నిర్వహించడం గొప్ప కార్యక్రమని ప్రశంసించారు. ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ ఆఫీస్ కాకా పేరు మీదనే ఉందని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రిని అయ్యానని, ఎంతో మంది పోటీలో ఉన్నా కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తనకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేద విద్యార్థులకు విద్య అందిస్తున్నారని కొనియాడారు.



## నాడు లోకేష్‌ను దొంగ అన్న పవన్ ఇప్పుడెందుకు మాట మార్చారు: పేర్ని నాని



తాడేపల్లి:( విభారె) నారా లోకేష్‌ది అట్టర్ ఫ్లాప్ యాత్ర అని సెటైరికల్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. చంద్రబాబు పాపపు సొమ్ముతో లోకేష్ యాత్ర చేశారు.యువగళం యాత్రతో టీడీపీ ఏం సాధించిందని పేర్ని నాని ప్రశ్నించారు.కాగా, పేర్ని నాని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..'నారా లోకేష్ అట్టర్ ఫ్లాప్ సినిమా. అది పాదయాత్ర కాదు.. జంపింగ్ జపాంగ్ యాత్ర. లోకేష్ యాత్ర కోసం వచ్చి మేనమామ కొడుకు చనిపోతే ఆపలేదు. కానీ, చంద్రబాబు జైలుకు వెళ్తే మాత్రం యాత్రను ఆపేశారు. ప్రజల కోసం పనిచేసే నాయకుడు సమస్యల పరిష్కారానికి ఆలోచిస్తాడు. యువగళం యాత్ర పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని బూతులు తిట్టారు. రాజకీయ లబ్ధి కోసమే మొక్కుబడి యాత్ర చేశారు. సాయంత్రం సూర్యుడు దిగిపోయాక లోకేష్ బయటకు వస్తారు.తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలన్నదే చంద్రబాబు ఆలోచన. ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదు. 650 హామీలు ఇచ్చి గాలికి వదిలేశారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఎరవేయడం చంద్రబాబుకు అలవాటు. చంద్రబాబు ఎన్ని తప్పుడు మాటలు, మోసాలైనా చేస్తారు. ఇప్పుడు కొత్తగా హామీలు ఇవ్వడం మొదలు పెట్టారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేదు?. పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు బేరాలు చేసుకున్నారు. చంద్రబాబు అధికారంలో ఉండాలన్నదే పవన్ ఆరాటం. ఒకప్పుడు లోకేష్‌ను దొంగ అన్న పవన్ ఇప్పుడు ఎందుకు ఓటేయమని చెబుతున్నాడు.సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అవుతుందని విమర్శించారు. అలా విమర్శించిన వారే ఇప్పుడు మూడురెట్లు ఎక్కువ సంక్షేమం అందిస్తామంటున్నారు. అధికారం కోసం చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మమల్ని పాలేరులు అని తిట్టిన పవన్ ఇప్పుడు ఎవరికి పాలేరుగా పనిచేస్తున్నారు. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు, లోకేష్, పవన్ ప్రయత్నిస్తున్నారు. 2019లో పంచసూత్రాలన్నాడు. 2024లో ఆరు సూత్రాలంటున్నాడు. తప్పుడు పనులు చేయాలి.. అధికారం కొట్టేయాలి .. దోచుకుతినాలనేదే బాబు ఆలోచన. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మూడు గ్యాస్ బండలు ఎందుకివ్వలేదు. 2014 నుంచి 2019 వరకూ మహిళలకు ఫ్రీ బస్సు ఎందుకివ్వలేదు?. ప్రశ్నిస్తా ఓటేయండని చెప్తూ పవన్ భజన చేస్తున్నాడు. 2014లో ఇచ్చింది ఉమ్మడి మేనిఫెస్టోనే కదా.నా తల్లిని దూషించారు .. ఖబర్దార్ లోకేష్ అన్నావ్ కదా పవన్. మరి లోకేష్ నీ కాళ్లు పట్టుకుని క్షమాపణ చెప్పాడా?. లోకేష్‌ను దొంగ అని తిట్టి.. ఇప్పుడెందుకు వాళ్లకు ఓటేయమంటున్నావ్. ఎంత తీసుకున్నావ్.. ఎంతకు అమ్ముడుపోయావ్?. జనసేనకు 25 సీట్లే ఇస్తున్నామని టీడీపీ చెబుతోంది. కండువాల్లో తేడా తప్ప పవన్‌తో సహా అక్కడున్న అందరూ టీడీపీనే. చంద్రబాబు, లోకేష్, పవన్ ఎక్కడి వారు.. ఎక్కడ పోటీచేశారు. చంద్రబాబే ట్రాన్స్‌ఫర్ తీసుకున్నాడు. హిందూపురం ఎన్టీఆర్ కన్నవారి ఊరా? బాలకృష్ణ అత్తగారి ఊరా?. బాలకృష్ణ ఏమైనా హిందూపు రంలో పుట్టాడా. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న పొలిటికల్ వ్యూహాలతో చంద్రబాబుకు చుక్కలు కనిపి స్తున్నాయ్. సీఎం జగన్‌లాగా చంద్రబాబు ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదు.

# గతేడాదికన్నా 2-శాతం పెరిగిన నేరాలు

**హత్యలు తగ్గినా..పెరిగిన స్థిరాస్థి కేసులు**

**మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు**

**రాత్రి 1గంట వరకే న్యూఇయర్ వేడుకుల**

**తాగి దొరికితే డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు**

**పబ్బులకు తిరిగి అనుమతించే ప్రసక్తి లేదు**

**డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నాం**

**నగర్ క్రైమ్‌పై వార్షిక నివేదిక విడుదల చేసిన సిపి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,డిసెంబ్22: 2022తో పోలిస్తే ఈ ఏడాది 2 శాతం నేరాలు పెరిగాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాలపై వార్షిక నివేదకను సిపి శ్రీనివాస రెడ్డి విడుదల చేశారు. స్థిరాస్తి నేరాలు మూడు శాతం పెరిగాయని, ఈ ఏడాదిలో మహిళలపై నేరాలు పెరిగాయని, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని, పొక్సో కేసులు 12 శాతానికి తగ్గాయని, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల కన్నా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు పెరిగాయని సిపి వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీపై నిపుణులను పిలిచి అవగాహన కల్పించామని, ఈ ఏడాది అన్ని పండుగలు, ర్యాలీలు ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించామని, ట్రాఫిక్‌లో కూడా త్వరలో మరికొన్ని పిఎస్‌లు వస్తాయని సిపి తెలియజేశారు. దేశంలో తొలిసారిగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేసుకున్నామని, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో సదస్సులు నిర్వహించామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ కమిషనరేట్‌లో నగర వార్షిక నేర నివేదికను సిపి



విడుదల చేశారు. చాలాకాలం తర్వాత ఈ ఏడాది గణెళిశ్ నిమజ్జనోత్సవం, మిలాద్ ఉన్ నబీ ఒకేసారి రావడంతో మత పెద్దల సహకారంతో ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు.ఈ ఏడాదిలో మహిళలపై నేరాలు పెరిగాయని సిపి వివరించారు. మహిళలపై అత్యాచార కేసులు 2022లో 343 ఉంటే.. ఈ ఏడాది 403 నమోదయ్యాయన్నారు. సైబర్ నేరాలు 11 శాతం పెరిగాయన్నారు. గతేడాది సైబర్ నేరాల్లో రూ.82 కోట్ల మోసాలు జరిగితే, ఈసారి రూ.133 కోట్లను కేటుగాళ్లు కాజేశారని తెలిపారు. ఆర్థిక నేరాలపై 2022లో 292 కేసులు నమోదైతే.. 2023లో స్వల్పం (344)గా పెరిగాయన్నారు పోక్సో కేసులు 12 శాతానికి తగ్గాయన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. సరఫరా చేసే వాళ్లు ఎక్కడ ఉన్నా పట్టుకుంటా మని, డ్రగ్స్‌ను గుర్తించేందుకు స్నిపర్ డాగ్స్‌ను వినియోగిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో తిరిగి పబ్స్ ఓపెన్ చేయించే ప్రసక్తి ఉండదు అని సిపి స్పష్టం చేశారు. న్యూ ఇయర్ రోజు ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే ఈవెంట్స్, పబ్ లకు అనుమతి ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 12.30 గంటల నుంచే కస్టమర్లను బయటకి పంపాలన్నారు. సేవించినా, సప్లై చేసినట్లు తెలిసినా వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. న్యూ ఇయర్ వేడుకలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెంచుతున్నామన్నారు. ఎవరైనా కఠినంగా వ్యవహరిస్తామని సిపి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను రాత్రి ఒంటి గంటలోపు ఆపేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సంపాదకీయం

శనివారం 22-12-2023

## చర్చలు లేకుండానే ఆమోదాలా..

ప్రజాస్వామ్య దేవాలయంగా భావించే పార్లమెంటులో విషయాలపై చర్చలు జరగకపోతే ఇంకెక్కడ జరుగుతాయి. మాది నిజాయితీ ప్రభుత్వమని మా నిర్ణయాలన్నీ సరైనవని వారికి వారు కితాబు ఇచ్చుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇటీవల జరిగిన కొన్ని వరుస సంఘటనలు కేంద్ర ప్రభుత్వం నియంతృ వైఖరికి సజీవ సాక్షాలుగా నిలుస్తున్నాయి వాటికి కొన్ని ఉదాహరణలు..స్వాతంత్ర్యం తర్వాత దేశ పాలనకు మన నాయకులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఎంచుకున్నారు. ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారులుగా ప్రజలు ఎన్నుకున్న నాయకులు ఉంటారు. వీరు పాలనా వ్యవహారాలలో పాలు పంచుకుంటారు. వీరిలో కొందరు ప్రభుత్వ పక్షంలో ఉంటే మరికొంత మంది ప్రతిపక్షంలో ఉంటూ వారి వారి విధి ధర్మాలు నిర్వహిస్తుంటారు.ప్రభుత్వ పక్షంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని ఏర్పరిచి దేశ పాలనకు అవసరమైన చట్టాలు, దేశ ప్రజల అవసరాలకు తగిన వివిధ పథకాలు రూపొందించి పార్లమెంట్లో ప్రవేశపడితే ప్రతిపక్షం ఆ చట్టంలోని, ఆ పథకాలలోని సహేతుకతను జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తూ సభలలో చర్చలను లేవదీస్తూ ఉంటుంది. పార్లమెంట్‌లో డిసెంబరు 13న చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై కేంద్ర హోం మంత్రి ప్రకటనను కోరుతూ లోక్‌సభలో ఆందోళనకు దిగిన మరో ఇద్దరు విపక్ష ఎంపీలపై స్పీకర్ వేటు వేశారు. ఈ శీతాకాల సెషన్ మొత్తానికి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ ఆదేశాలను ధిక్కరించిన ఎంపీలు థామస్ చళికందన్, ఏఎం అరిఫ్ సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. దీంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు సస్పెండ్ అయిన ఉభయ సభల ఎంపీల సంఖ్య 143కు చేరింది. వీరిలో 97 మంది లోక్‌సభ నుంచి, 46 మంది రాజ్యసభ నుంచి ఉన్నారు. ఈ చర్చల ఫలితంగా ప్రతిపక్షాల సూచనతో ఈ చట్టాలు ఇంకా బలోపేతం అవుతాయి. వీటిలో ఏవైనా లోపాలు ఉంటే తొలగించబడతాయి. అలాగే ఈ విషయం ప్రజలకు తెలుస్తుంది. అంతిమంగా ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతుంది. రాజ్యాంగ నిర్మాతలు శాసనసభలలో సమర్థవంతమైన చట్టాల రూపకల్పనకు, విధాన నిర్ణయాలలో పారదర్శకత నిరూపణకు అనేక పార్లమెంటు విధానాల ద్వారా చర్చలను సూచించారు. ఇవి తక్షణ ప్రజా ప్రాముఖ్యత కలిగిన ఒక నిర్దిష్ట అంశాన్ని చర్చించడానికి సంబంధించిన వాయిదా తీర్మానం మొదలుకొని సావధాన తీర్మానం, స్వల్ప వ్యవధి చర్చ, ధన్యవాదాలు తీర్మానంపై చర్చ, క్వశ్చన్ అవర్ ద్వారా చర్చ, అనే విధానాలు ఉంటాయి. ఈ విధానాల వల్ల ఒక సమస్యకు అర్థవంతమైన పరిష్కారం చూపబడుతుంది. కానీ ఇటీవల పాలకపక్ష ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం మనుగడకు అవసరమైన చర్చలకు పార్లమెంటులో తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షాల పట్ల నియంతృత్వ ధోరణి కనబరుస్తున్నాయి. అసలు ప్రతిపక్షాలకు విధాన నిర్ణయాలలో భాగస్వామ్యమే లేదన్నట్లు ప్రవర్తిస్తున్నాయి. దేశభద్రత ప్రజా ప్రాముఖ్యత అత్యవసర విషయాలపై చర్చించడానికి కూడా అనుమతించడం లేదు.న్యూయార్క్‌కు చెందిన హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదికలో గౌతమ్ ఆదానీ కంపెనీలపై వచ్చిన ఆరోపణలపై అత్యున్నత స్థాయి విచారణ జరిపించాలని సభలో చర్చించాలని ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టాయి. దీనికి పాలకపక్షం ఒప్పుకోలేదు. దీనితో ప్రతిపక్షాల నిరసనలతో విలువైన పార్లమెంటు సమయం గాలికి కొట్టుకుపోయింది. ప్రభుత్వం చర్చకు అనుమతిస్తే అదాని స్టాక్ మార్కెట్ వ్యవహారం బయటపడేది. ప్రజల, ప్రతిపక్షాల అపోహాలు దూరమయ్యేయి కానీ ప్రభుత్వం దీనికి ఒప్పుకోలేదు. అలాగే మణిపూర్ ఘటనపై ప్రధానమంత్రి ప్రకటన చేయాలని కోరింది. చివరికి వాయిదా తీర్మానాన్ని అనుమతించాలని కోరింది. ఇవి ఏవి సాధ్యం కాకపోవడంతో చివరకు ప్రధానిపై అవిశ్వాస తీర్మానం పెట్టింది. దీంతో ప్రధాని దిగివచ్చి పార్లమెంటుకు సమాధానం చెప్పవలసి వచ్చింది. అలాగే ఇటీవల పార్లమెంటుపై జరిగిన దాడి గురించి హోంమంత్రి పార్లమెంటు సభలలో ప్రకటన చేయాలని, విస్తృత చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేస్తున్నాయి. దీనికి ప్రభుత్వం ఒప్పుకోకపోగా దాదాపు 151 మంది ప్రతిపక్ష సభ్యులను సభ నుండి శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేసింది. ఇంత మంది సభ్యులను ఒకేసారి సస్పెండ్ చేయడం దేశ పార్లమెంటరీ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇలా ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం అనైతికం.

## మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి గోడ పత్రిక విడుదల

**ఎంపీలపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలి కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22-పార్లమెంట్ లో ఎంపీలపై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్ డిమాండ్ చేశారు. నంద్యాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ భవనంలో గోడపత్రిక విడుదల సందర్భంగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహా యాదవ్ మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి,సామాన్యులకు అండ రాహుల్ గాంధీ అని, సామాన్యులుగా ఇంటింటికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పార్లమెంట్‌లో పొగబాంబులు వేసిన ఆగంతకులపై న్యాయ విచారణ చేయాలని మోదీ ప్రభుత్వం ఇంత నిరంకుశత్వంగా వ్యవహరించడం సరికాదని, ఇండియా కూటమికి చెందిన 150 మంది ఎంపీలను అక్రమంగా సస్పెండ్ చేసి నల్లచట్టాలను ఆమోదించడం చాలా సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చమంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన నిలదీశారు.రాష్ట్రంలో మోదీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వైపిపి, టీడీపీ, జనసేన పార్టీల వైఖరిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు చింతాలయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఫరూఖ్ , జిల్లా ఉపాధ్యక్షులు కరాటే బాలకృష్ణ, జిల్లా ట్రెజరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 22 డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె 11వ రోజు శుక్రవారం కొనసాగింది.స్థానిక బేతంచెర్ల సర్కిల్ రోడ్డులో సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కీశ్రీకాంత్ అధ్యక్షతన రాస్తారోకో కార్యక్రమం జరిగింది.జిల్లా కార్యదర్శి టి.శివరాం, మండల కోశాధికారి బి.నాగమద్దయ్య,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, సిఐటియు నాయకులు ఆదినారాయణ రెడ్డి,సి.రాము, మహానంది, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు రహమద్ బి,సుమలత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు జన్మదిన వేడుకలలో మునిగి తేలుతున్నారని అంగన్వాడి అక్క,చెల్లెమ్మలు 11 రోజులుగా రోడ్డున పడి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా,దుర్మార్గంగా వ్యవహరించడం అన్యాయమని తాళాలు బద్దలు కొట్టి ఇతర మార్గాలలో సెంటర్లను నడపాలన్న కుటిల పన్నాగాలు పన్నడం, ప్రభుత్వమే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ప్రోత్సహించడం సిగ్గుచేటు అని,సమ్మె వల్ల కలిగే పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని,ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు తక్షణమే స్వస్తి పలికి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని,కార్మిక వర్గం కన్నెర్ర చేస్తే రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవు పలికారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుశ్రీలత,లక్ష్మీస్వరి, యశోద,విజయలక్ష్మి,సుభద్ర,ఆయాలు ధనలక్ష్మి, మాధవి,అరుణ,లక్ష్మీదేవి,మాసూంబి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.డిమాండ్స్ :-అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు,మినీ వర్కర్లకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు,ఆఖరి వేతనంలో 50% పెన్షన్, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలు రూపొందించడం, రాజకీయ జోక్యం అరికట్టడం,ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచడం సర్వీస్ లో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం,బీమా అమలు చేయడం,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచడం, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం,వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం,గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయడం, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టీఏ బిల్లుల ు,ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని,లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని,వివిధ రకాల యాప్ లను రద్దుచేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణ కు భక్తుల విరాళం.



విభారె న్యూస్ డిసెంబర్ 22 శ్రీశైలం. 22. 12. 2023 అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,01,116/-లను సి. వి. వాసుదేవరాయ్, హైద్రాబాద్ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి. దేవికకు అందజేశారు.

## ఆదివారం కృత్తిక నక్షత్రం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు



విభారె న్యూస్ డిసెంబర్ 22 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 24-12-2023 ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత ప్రీతి కరమైన కృతిక నక్షత్రం తో కూడి ఉన్నందున అత్యంత విశేష మైన రోజు.. కావున ఏ కారణం చేతనైనా సుబ్రహ్మణ్య షష్టి రోజు స్వామిని సేవించలేనివారు శ్రీ స్వామి వారిని సేవించి ఇష్ట కామ్యార్థ సిద్ది ని పొందగలరు..శ్రీ స్వామి వారి కళ్యాణం సాయంత్రం 5:30గంటలకు ప్రారంభం అగును..అభిషేకం -200/-కావడిసేవ -250/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777..

## వృద్ధఆశ్రమానికి చేరిన వృద్ధురాలు..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 23 డోన్ పట్టణంలో గల ఇందిరానగర్ అక్షర స్కూల్ ప్రాంతంలో ఒంటరిగా జీవిస్తున్న పార్వతమ్మ అనే వృద్ధురాలు నడవలేక మంచానికే పరిమితమై తీవ్ర ఇబ్బందుల్లో ఉందన్న విషయాన్ని స్థానికులు ద్వారా తెలుసుకున్న స్ఫూర్తి సభ్యులు వృద్ధురాలి పరిస్థితి గమనించి ఆమె సంరక్షణ నిమిత్తం వైస్సార్ కడప జిల్లా యర్రగుంట్ల నందు గల శ్రీ ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంనందుచేర్పించిమానవత్వాన్ని చాటుకున్నారు దీన స్థితిలో వున్న వృద్ధురాలికి అడిగిన వెంటనే ఆశ్రయం కల్పించిన శేషమ్మ వృద్ధాశ్రమ నిర్వాహకులు నాగేంద్ర కు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు ఇబ్బందుల్లో వున్న వృద్ధురాలు పార్వతమ్మను ఆశ్రమానికి చేర్చిన స్ఫూర్తి సభ్యులను స్థానిక ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, రాము, జగదీష్, ఉప్పర్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు సిద్ధం కండి...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 22 మున్సిపల్ కార్మికులకు సిఐటియు కార్యదర్శి టి.శివరాం పిలుపుశుక్రవారం కమిషనర్ వెంకటరామి రెడ్డి కి సమ్మె నోటీసు అందజేశారు.అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా,అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలోనూ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను అందరినీ 6 నెలలలో పర్మినెంట్ చేస్తానని,సమాన పనికి సమాన వేతనం ఇస్తానని,పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ ను వారం రోజుల్లోనే రద్దు చేస్తానని,తమ ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కంటికి రెప్పలా కాపాడుతున్న మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లకు నమస్కరించినా తప్పు లేదని,వారికి లక్ష రూపాయల వేతనం ఇచ్చినా తక్కువేనని అన్నారని ఒకరకంగా చెప్పాలంటే మున్సిపల్ కార్మికుల పైన వరాల జడివాననే కురిపించారని జగన్మోహన్ రెడ్డి మాటలు విన్న మున్సిపల్ కార్మికుల ఆనందానికి అవధులే లేవని మంచి రోజులు వచ్చాయని సంబరపడ్డారని తీరా చూస్తే నాలుగున్నర సంవత్సరాలు ఆందోళనలతోనే కాలం గడిచిపోయిందని వాగ్దానాలు మాత్రం ఎండమావులుగా మిగిలిపోయాయని,జగన్మోహన్ రెడ్డి పదవీకాలం కూడా పూర్తికావస్తున్నదనిఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల రెండవ ఛాన్స్ ఇవ్వడానికి కార్మిక వర్గం సిద్ధంగా లేదని వారే తేల్చుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోవిందు,దేవదానం,యేసు, ఆవులయ్య,రామాంజి,వెంకట లక్ష్మమ్మ,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.డిమాండ్స్ :-మున్సిపల్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేయాలి సమాన పనికి సమానమేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలిరిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,గ్రాట్యుటీ, పెన్షన్,బీమా సౌకర్యాలు కల్పించాలి సర్వీస్ లో ఉంటూ అనారోగ్యాల పాలై మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఎక్స్గ్రేషియా చెల్లించాలిపిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలిఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలి క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 కనీస వేతనం ఇవ్వాలి విలీన పంచాయతీలు,కరోనా, వరదల సమయాలలో తీసుకున్న కార్మికులకు ఆప్కాస్ వేతనాలు,హెల్త్ అలవెన్స్ అమలు చేయాలి.

# గణితాన్ని ఇష్టపడి చదవాలి

## భాష్యం స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



విభారె న్యూస్ డిసెంబర్ 22 ఎమ్మిగనూరు. గణితాన్ని భయముతో కాకుండా ఇష్టపడి చదివితే దానికన్నా సులభమైన సబ్జెక్టు మరేదీ లేదని ప్రిన్సిపాల్ మాచాని కవిత పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో భాష్యం స్కూల్ రాయలసీమ జోన్ జెడ్ఈఓ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. విద్యార్థులు గణిత శాస్త్ర పితామహుడు రామానుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు క్విజ్, సెమినార్,గణిత విజ్ఞాన వేదిక,రామానుజన్ కాలిబర్ టెస్టులు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ మాచాని కవిత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో గణిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ మాచాని కవిత చాంప్స్ ఇంచార్జ్ అనురాధలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో బన్నీ...

ఏలూరు, డిసెంబర్ 22 ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో జనసేన పార్టీ నుంచి సినీ నిర్మాత బరిలోకి దిగబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. అతడు మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, ప్రముఖ నిర్మాణ సంస్థ గీత ఆర్ట్స్‌లో అల్లు అరవింద్‌తో పాటు పలు చిత్రాలు నిర్మించిన బన్నీ వాసు. ఆయన ఈ సారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ఖాయం అని టాక్. అయితే బన్నీ వాసుకు జనసేన పార్టీతో అనుబంధం ఇప్పటిది కాదు. జనసేన ఆవిర్భావం నుండి బన్నీ వాసు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో చాలా దగ్గరగా పని చేస్తూ వస్తున్నారు. పార్టీకి బన్నీ వాసు పని చేస్తూ తన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారని తెలుస్తోంది. కానీ, ఎప్పుడూ ప్రత్యక్షంగా అతను పని చేస్తున్నట్లు ప్రచారాల్లో గానీ, బయట వాళ్లకు గానీ తెలియదు. ఈ మధ్య కాలంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్.. బన్నీ వాసుకి పార్టీ ప్రచార బాధ్యతలు అప్పగించినట్లు అటు సినీ, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఇక తాజా సమాచారం ప్రకారం ఆయన ఈసారి ఎన్నికల్లో జనసేన నుంచి బరిలోకి దిగబోతున్నట్లు టాక్. అయితే.. బన్నీ వాసు తన స్వగ్రామం అయిన పాలకొల్లు నుంచి పోటీ చేస్తారని వార్తలు వినిపించినప్పటికీ.. ఆయన పిఠాపురం నుండి ఎన్నికల్లో బరిలోకి దిగబోతున్నట్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.

# వైకుంఠ ఏకాదశికి పోటెత్తిన భక్తులు

తిరుపతి, శ్రీవారి వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం శుక్రవారం తెల్లవారుజామునుంచి భక్తులు బారులు తీరారు. తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద టోకన్ల జారీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసారు. వైకుంఠ ఏకాదశి కి తరలి వచ్చారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో పది ప్రాంతాలలో కౌంటర్లలో టికెట్లు జారీ చేస్తున్నారు. అన్ని ప్రాంతలలో భక్తులు కిక్కిరిసారు. ఏకాదశి కి... ఒకరోజు ముందుగానే భక్తులు చేరుకున్నారు. తుడా గ్రౌండ్స్, రామచంద్ర పుష్కరిణి, ముత్యాల రెడ్డి పల్లి ఉన్నత పాఠశాల కౌంటర్ల వద్దకు భక్తులు భారీగా చేరుకున్నారు.

# గణితం పైన మక్కువ పెంచుకుంటే గణితం చాలా ఈజీ...






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 22 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన రామానుజన్ చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాను'జనిత' గణితం పుస్తకం ను ఆవిష్కరించారు. గణిత ఉపాధ్యాయులు లక్ష్మి కాంతరెడ్డి, మధుసూదన్ రెడ్డి,సుభాన్, విజయకుమార్, సురేష్, వెంకట రమణ, సుబ్బారాయుడు మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్తలు ఆర్యభట్ట, భాస్కరాచార్య, ఐజాక్ న్యూటన్, ఆర్కిమెడిస్, యూక్లిడ్, పైథాగరస్, శాకుంతలాదేవి లాంటి వారు తెలిపిన సూత్రాలను, ఫార్ములాలను, సమీకరణాలను, గణాంకాలను, అనుసరించి నేడు గణితం చేయడం జరుగుతుంది. దాని వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో అనేక సమస్యల్ని పరిష్కరించుకోవడానికి వీలవుతుందన్నారు. సమస్యా పరిష్కారానికి గణిత ఉపాధ్యాయులు చేయూత నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు అనేక నాటికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, లక్ష్మయ్య, వెంకట లక్ష్మి,రవిశేఖర్, రాధ,అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, శ్రీనివాసులు, రఘునాథ్,ఎస్తేరమ్మ, భూకాంత రెడ్డి, మద్దిలేటి, జయసుబ్బారాయుడు, శివన్న, బాబు, రమేష్, దేవేంద్రుని చూపి, భారతి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు,మహేష్,అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు

# న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి....




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 22 అంగన్వాడి వర్కర్స్ మరియు ఆశ వర్కర్ల సమ్మెకు కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని డోన్ లో ఐసిడిఎస్ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటుచేసిన అంగన్వాడీల సమ్మెలో పాల్గొన్న లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి అక్క చెల్లెలు ఆశా వర్కర్లు వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం 11 రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూస్తూ చూడనట్టు వ్యవహరించడం కళ్ళు ఉండి కళ్ళు లేని కబోదుల ముఖ్యమంత్రి వ్యవహారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కంటే ముందు తెలంగాణ కంటే ?1000 ఎక్కువ జీతం అంగన్వాడి వర్కర్స్ కి ఇస్తానని చెప్పి మాట ఇచ్చి మర్చిపోవడం కాదా అని ప్రశ్నించారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలి 26వేల రూపాయలు వేతనం చెల్లించాలి 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి రిటైర్డ్ అయిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి . జీతంలో సగం పింఛన్ పథకాన్ని కూడా అమలు చేయాలి. . బిజెపి ప్రభుత్వం పేదరికము పోషక ఆహార లోపం ఆకలి సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఐసిడిఎస్ కి అరకొర నిధులు కేటాయించడం అన్యాయం. 48 సంవత్సరాల నుంచి గర్భిణులకు బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణం వెంటనే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని లక్ష్మీ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి వర్కర్స్ కు ఆశ వర్కర్లకు వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సమస్యలు పరిష్కరించకపోతే కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు

# అంతు చిక్కని జగన్ వ్యూహం



విజయవాడ, డిసెంబర్ 22, ఏపీలో అధికార పార్టీ అధినేత జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి కారణం ఎమ్మెల్యేలే అన్నట్లుగా వైసీపీ అధినేత వ్యవహరిస్తున్నారు. వారిని మార్చేస్తే తన గెలుపు సులువు అనుకుంటున్నారు. కానీ జగన్ రాజకీయ వ్యూహాలు .. గత నాలుగున్నరేళ్లుగా ఏపీలో ఉన్న పరిస్థితుల్ని చూస్తే.. అసలు ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిత్తమాత్రులుగానే ఉన్నారని.. అసలు వ్యతిరేకత ఉంటే గింటే ప్రభుత్వంపైనే ఉంటుందంటున్నారు. ఈ విషయం తెలిసి కూడా జగన్ ఎమ్మెల్యేలతో ఆటాడుకుంటున్నారా ? లేకపోతే అంతా ఎమ్మెల్యేల వల్లే తప్పు జరిగిందని చెప్పాలనుకుంటున్నారా ? అనేది అనేక మందిని ఆశ్చర్య పరుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చాలావేగంగా బలహీనపడుతున్నారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. దీనికి తగ్గట్లుగానే దిద్దుబాటు కోసమని ఆయన తీసుకుంటున్న చర్యలు పరిస్థితిని సరిదిద్దకపోగా ఆ పార్టీని మరింత గందరగోళంలోకి నెడుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. తన పార్టీ ఇంత వేగంగా ప్రజల మద్దతు కోల్పోవడానికి అసలు కారణాలు ఏమిటో గుర్తించకుండా ఎమ్మెల్యేలను బలిచేసేందుకు సిద్ధమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలను తప్పిస్తే తాను ఘనవిజయం సాధిస్తానని భావిస్తున్నారు. కొన్ని చోట్ల అప్పుడే ప్రత్యామ్నాయ అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా చాలాచోట్ల ఇలా చేయబోతున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. దీని వల్ల వైసీపీలో గందరగోళం ఏర్పడింది. నాయకుడికి, ప్రజలకు మధ్య చాలా రాజకీయ యంత్రాంగం ఉంటుంది. గ్రామస్థాయి నాయకులు, సర్పంచులు, మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు- ఇలా రాష్ట్రమంతా విస్తరించి ఉన్న ద్వితీయశ్రేణి నాయకత్వ వ్యవస్థను జగన్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వారికి ప్రభుత్వంలో ఎటువంటి పనీ, పాత్రా లేకుండా చేశారు. వారంతా జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ద్వితీయశ్రేణి నాయకత్వం దూరమైతే గ్రామాల్లో, కిందిస్థాయిలో చేసే నష్టం మామూలుగా ఉండదు. ఈసారి జగన్‌ను ఓడించబోయేది చంద్రబాబు-పవన్ కల్యాణ్ కాదు, ఈ ద్వితీయశ్రేణి రాజకీయ నాయకత్వమేనని కొంత మంది రాజకీయ విశ్లేషకులు చెబుతూ వస్తున్నరు. వీరు చంద్రబాబు-పవన్ కల్యాణ్‌లతో చేరిపోయి నష్టం కలిగించవచ్చు లేక పార్టీలో ఉండే జగన్ ప్రయత్నాలకు గండికొట్టవచ్చు. ఇది ద్వితీయ శ్రేణి నాయకత్వం పరిస్థితి అంటున్నారు. ఈ సమస్యను జగన్ గుర్తించడం లేదన్న వాదన గట్టిగా వినిపిస్తోంది. జగన్ గెలవాలని గత ఎన్నికల్లో ఎంతెంతో ఆధారపడిన వర్గాలలో ఇప్పుడు ఎంత మంది ఆయనతో ఉన్నారు? ప్రభుత్వోద్యోగులు లేరు. జగన్ మీటలు నొక్కుడు చూసి మధ్యతరగతి, మేధావి వర్గాలు విస్మయానికి లోనవుతున్నాయి. ఈ రాష్ట్రాన్ని ఏ తీరానికి తీసుకెళతారోననే ఆందోళనతో మండిపడుతున్నాయి. సామాజిక వర్గాలు కూడా ముందటిమాదిరిగా ఏకపక్షంగా లేవు. జగన్‌ను నెత్తికెత్తుకున్న రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు జగన్‌తో సంతృప్తిగా లేదు. రెడ్డి సామాజికవర్గానికి ప్రభుత్వంలో, పదవుల్లో పెద్ద పీట వేసినా రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది జగన్ పనితీరు చూసి దూరమయ్యారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారడం, కొందరు రాజీనామా చేయడం ఇందుకు సూచనలని చెప్పుకోవచ్చు. కాపు సామాజిక వర్గంలో విభజన వచ్చింది. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న విమర్శలు కాపు సామాజికవర్గంలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక బీసీ మంత్రం కూడా పనిచేయడం లేదు. అయితే ఇలాంటి సమస్యలన్నింటికీ ఎమ్మెల్యేలే కారణమని వారిని మార్చడం ద్వారా అంతా సెట్ అవుతుందని జగన్ అనుకోవడం మాత్రం రాజకీయ వర్గాలను సైతం ఆశ్చర్య పరుస్తోంది. పాలనతో జగన్ మోహన్ రెడ్?డది ప్రత్యేక శైలి పనిచేసే సచివాలయం లేదు. మంత్రి మండలి లేదు. ఆయన ఎవరినీ కలవరు. ఎవరికీ అపాయింటుమెంట్లు ఉండవు. ముఖ్యమంత్రికి, ప్రజలకు మధ్య సజీవ వారధిగా ఉండాల్సిన నాయకత్వం పూర్తిగా సంబంధాలు కోల్పోయి ఉంటుంది. ఇలాంటి తప్పుల్ని సరిదిద్దుకోకుండా.. అభ్యర్థులనే జగన్ టార్గెట్ చేయడం .. వారిని మార్చేసి తాను గెలుస్తానని అనుకుంటూ ఉండటం ఆశ్చర్యకరంగా మారింది. ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిత్త మాత్రులు అయితే మరి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎలా పెరుగుతుంది ?. ఏ టు జడ్ పాలన చేసే వారి వల్లే పెరుగుతుంది. ఈ విషయాన్ని సీఎం జగన్ గుర్తించడం లేదన్న వాదన వైసీపీలోనే వినపిస్తోంది.

# అనిల్ కు షిఫ్ట్....తప్పదా




నెల్లూరు, డిసెంబర్ 22, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ అధినేత జగన్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎడా పెడా మార్చేందుకు సిద్ధమయ్యారు. ఎవరైనా సరే.. ఎంతటి వాయిస్ ఉన్నోళ్లయినా సరే.. ఎంతటి తోపుగాళ్లయినా సరే.. గెలవడం తనకు ముఖ్యమని జగన్ తన చేతల ద్వారా స్పష్టం చేయనున్నారు. ఇప్పటికే పదకొండు నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌ఛార్జులను నియమించారు. భవిష్యత్ లోనూ అనేక మందిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి వైఎస్ జగన్ రెడీ అవుతున్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఎద్దేవా చేసినా.. చేతకానితనం అనుకున్నా.... ఓటమి భయమని భావించినా.. సరే జగన్ తాను అనుకున్న మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే నెల్లూరు టౌన్ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి అనిల్ కుమార్ ను కూడా అక్కడి నుంచి తప్పిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండుసార్లు అనిల్ కుమార్ యాదవ్ విజయం సాధించారు. వైసీపీ అధికారంలోకి రాగానే భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆయన పదవి కోల్పోయారు. గత ఎన్నికల్లో ఆయన మాజీ మంత్రి నారాయణపై తక్కువ ఓట్ల తేడాతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఫ్యాన్ వేవ్ ఎక్కువగా ఉండటంతో అనిల్ కుమార్ యాదవ్ గెలిచారన్న కామెంట్స్ అప్పుడే వినిపించాయి. లేకుంటే నారాయణ గెలిచేవారని అని కూడా అన్నారు. అక్కడి నంచి మరోసారి... అందుకే మరోసారి అనిల్ కుమార్ యాదవ్‌ను అక్కడి నుంచే పోటీ చేయించే సాహసానికి జగన్ దిగకపోవచ్చన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. పైగా నెల్లూరు నగరంలో టీడీపీతో పాటు జనసేన కూడా బలంగా ఉంది. కాపు సామాజికవర్గం ఓటర్లు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన, టీడీపీతో పొత్తు కుదరడంతో అనిల్ కుమార్ యాదవ్ తిరిగి గెలవాలంటే ఆయనను నియోజకవర్గం నుంచి తప్పించడం మినహా జగన్ కు మరొక మార్గం లేదని చెబుతున్నారు. అలాగని అనిల్ కుమార్ యాదవ్ ను పార్టీ ఇగ్నోర్ చేసినట్లు ఉండకూదన్న అభిప్రాయంలో వైసీపీ అధినేత జగన్ ఉన్నట్లు చెబుతున్నారుఅనిల్ కుమార్ యాదవ్ ను వదులుకోవడం ఇష్టం లేని జగన్ ఈసారి అక్కడ బుర్రా మధుసూదన్ యాదవ్ మీద వ్యతిరేకత ఉండటం, అక్కడ బలంగా యాదవ సామాజికవర్గ ఓటర్లతో పాటు రెడ్లు కూడా అధికంగా ఉండటంతో అనిల్ ను కనిగిరికి షిఫ్ట్ చేస్తారని ఖచ్చితమైన సమాచారం అందుతుంది. అయితే అనిల్ కుమార్ యాదవ్ అందుకు అంగీకరిస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది. గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలంటే అనిల్ కుమార్ యాదవ్ కు నెల్లూరు్ ప్లేస్ అన్నది మాత్రం వాస్తవం. మరి అనిల్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది త్వరలోనే వెలువడనుంది. అప్పటి వరకూ వెయిట్ చేయాల్సిందే.

## ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవ రెడ్డి





ఆదోని డిసెంబర్ 22 విభారె న్యూస్. 22-12-2023 తేదీన నూతన భాద్యతలు చేపట్టిన ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ ని మర్యాదపూర్వకంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి కలిశారు.

## నేడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా వారి ఉత్తర ద్వార దర్శనం.



విభారె న్యూస్ డిసెంబర్ 22 ఎమ్మిగనూరు. శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వెంకటాపురం కాలనీ, ఎమ్మిగనూరు, స్వస్తి శ్రీ శోభకృత నామ సంవత్సరము మార్గశిర మాసం శుద్ధ ఏకాదశి ( ముక్కోటి ) దినము (23-12-2023) సందర్భముగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనము జరుగును. తె// 4 గంటలకు నిర్మాల్యం విసర్జన తె// 4 :30 ని లకు ఫలపంచామృత అభిషేకం తె// 5 గంటలకు అలంకరణము జరుగును ఉ// 6 : 30 ని లకుస్వామి వారికి విష్ణు సహస్ర నామాలతో తులసి మరియు పుష్పముల తో అర్చన ఉ// 7 : 30 ని లకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం పై కార్యక్రమములో భక్తులు పాల్గొని స్వామి వారికి తను, మన, దనము సమర్పించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. ఇట్లు ఆలయ కమిటీ వెంకటాపురం కాలనీఎమ్మిగనూరు. వివరములకు ఆలయ అర్చకులు 9052510491996327186 1ఉ// 6 : 30 ని లకు శ్రీ గాయత్రీ మాతృ మండలి, శ్రీ వాసవి పూజ సమితి వారిచే విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం.

## శుక్రవారం ను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ డిసెంబర్ 22 ఎమ్మిగనూరు. పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో శుక్రవారం ను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాతకాలంలోనే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం అర్చన అలంకరణ చేసి నిమ్మకాయల మాల వేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించుకున్నారు. తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు విరివిగా పాల్గొన్నారు. అమ్మవారి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినది. పై పూజా కార్యక్రమాలు అన్ని ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు.

# రెండు చోట్ల భూమా వర్గానికి చెక్ పెట్టేందుకు పావులు కదుపుతున్న అసమ్మతి నేత







విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22 - నంద్యాల. ఆర్లగడ్డ రెండు నియోజకవర్గాల్లో భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ టిక్కెట్లు రాకుండా విశ్వప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. నంద్యాల నియోజకవర్గం లో ఇప్పటికే ఎన్ ఎమ్ డి. ఫరూక్ కే టికెట్ కేటాయించారని తెలుస్తోంది . నంద్యాల లోభూమా వర్గానికి లేనట్లేనని ఈ విషయం లో అసమ్మతి నేత దే పై చెయ్యి అయిందని అసమ్మతి నేత సక్సెస్ అయ్యారని ప్రచారం జోరుగా సాగుతోంది . అలాగే అర్లగడ్డ లో కూడా భూమ వర్గానికి చెక్ పెట్టేందుకు రంగంలోకి బలిజ సామాజిక వర్గానికి చెందిన హై కోర్టు లాయర్ కు తెలుగు దేశం పార్టీ టిక్కెట్ ఇప్పించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఒక వేళ అది జరగని పక్షంలో తెలుగు దేశం జనసేన పొత్తు లో భాగంగా ఆర్లగడ్డ టికెట్ జనసేన పార్టీ కి కేటాయిస్తే ఇరిగెల రాంపుల్లారెడ్డిని పోటికి దించేందుకు సిద్ధ మైనట్లు సమాచారం. ఈమధ్య కాలంలో ఇరిగెల కుటుంబానికి జనసేన పార్టీ కండువా కప్పించారని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రెండు నియోజకవర్గాల్లో భూమ కూటుంబాన్ని కోలుకోలేని దెబ్బ కొట్టడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారని పలువురు విశ్లేషకులు అంటున్నారు

# ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి..

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు





విభారె న్యూస్ డిసెంబర్ 22 కర్నూలు (జిల్లా ప్రతినిధి). ఇండియా కూటమి సభ్యుల సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు డిమాండ్ చేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని నరేంద్ర మోడీ,అమిత్ షాలు ఖూనీ చేస్తున్నారని 146 మంది ఇండియా కూటమి ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమని, బిజెపి ఎంపీల కుట్రలో భాగంగా పార్లమెంటులోనికి పంపారని పార్లమెంట్లో అద్భుతం చేయాలని పన్నాగం పన్నారని,బిజెపి ప్రభుత్వం వల్ల పార్లమెంట్ సంఘటన జరిగిందని దోషులను వెంటనే శిక్షించాలని, వాటికి సమాధానం చెప్పాలని ఇండియా కూటమి కాంగ్రెస్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికార బిజెపి సమాధానం చెప్పలేక అప్రజాస్వామ్య పద్ధతిలో 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేశారని, ఇది న్యాయమా అని ప్రధాని మోడీ ని ప్రశ్నిస్తున్నామని, పార్లమెంట్ చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని మోడీ, అమిత్ షాలు ఎన్నికల సమయంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి సంఘటనలు సృష్టిస్తారని, ఓట్లు దండుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని ప్రధాని నరేంద్ర మోడీ,హోం మంత్రి అమిత్ షా గారు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారని భారత ప్రధాన మంత్రులు అందరూ కలిసి చేసిన అప్పులు సగం అయితే, కేవలం తోమ్మిదిన్నర సంవత్సరాలలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అప్పు రెండింతలు అనగా 100 లక్షల కోట్లు దాటిందని మీరు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. మీరు చేసిన అభివృద్ధికి శ్వేత పత్రం విడుదల చేయాలని,అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ మార్గాల్లో ప్రభుత్వాలను కొన్ని రాష్ట్రాల్లో ఏర్పాటు చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అనుసరించడం లేదని, ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతుందని ప్రశ్నించిన వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారని, కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం పనిగా పెట్టుకున్నారని, దేశ ప్రజలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడిస్తారని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని తెలియజేశారు. అనంతరం పిసిసి ఉపాధ్యక్షులు ఏం సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలు బుద్ధి బుద్ధి చెప్పి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా రాజరికంలో ఉన్నామ అని ప్రశ్నించారు .దేశ రాజధాని లోని పార్లమెంట్ కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని రాధాకృష్ణ ప్రశ్నించారు.

అనంతరం కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని ఇది సహించలేక మోదీ అమిత్యాలు రాహుల్ గాంధీ పైన కుట్రలు పన్నుతున్నారని తెలియజేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో ప్రజలు ఎవరు సుఖసంతోషాలతో లేరని అప్రజాస్వామ్య విధానాలను మానుకోవాలని ప్రజల పక్షాన పోరాడుతున్న విపక్ష సభ్యులను సస్పెన్షన్ చేయడము తగదని హితవు పలికారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న మాట్లాడుతూ మోడీ అమిత్యాలు నియంత నియంత్రణ ధోరణి అవలంబిస్తున్నారని అభిమానుకోవాలని హితవు పలికారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపేట మున్న మాట్లాడుతూ మోడీ అమిత్ షాలు ఆర్ఎస్ఎస్ విధానాలు ఆరంభిస్తున్నారని ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజవిహార్ అంబేద్కర్ భవన్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహం ముందు బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షులు ఎం సుధాకర్ బాబు, కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈ లాజరస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత డిసిసి సెక్రెటరీ రియాజుద్దీన్ ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు మైనార్టీ సెల్ ఎస్ఎం ఖాద్రి పాషా కాంగ్రెస్ నాయకులు ఎన్ సి బజారన్న చంద్రశేఖర్ కొత్తపేట మున్న, షేక్ మాలిక్, నవీద్, నాగ శేషు, బి సుబ్రహ్మణ్యం అబ్దుల్ హై మహిళా కాంగ్రెస్ లలిత హైమావతి కేవీ లక్ష్మి కరుణమ్మ మద్దమ్మ ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ డిసెంబర్ 22 కర్నూలు (జిల్లా ప్రతినిధి).(23 -12 -2023ఉశనివారం)వైకుంఠ ఏకాదశి విశేషం. సూర్యుడు దక్షిణయాణం నుంచి ఉత్తరయాణంలోకి సంచారం చేసే ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అని అంటారు. ఈ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్యనారాయణ దేవాలయం నందు ప్రాత:కాలంలో(4 గంటలకు ఉత్తర ద్వారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారంలో సప్త ద్వారముల గుండా శ్రీ సూర్యనారాయణ స్వామివారి దర్శనమును కల్పించడం అయినది. అనంతరం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి విగ్రహమునకు, సూర్య స్ఫటికములకు, స్వయంగా భక్తాదులు తులసి జలముతో,సుగంధ ద్రవ్యములతో, అభిషేకములు ,తులసి అర్చనలు, విష్ణు సహస్రనామ హోమము నిర్వహించడం జరుగుతుంది. భక్తాదులు ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినమున అధిక సంఖ్యలో పాల్గొని సూర్య భగవానుని దర్శనము చేసుకొని సంపూర్ణ అనుగ్రహపూర్వక ఆరోగ్యమును పొందుదురు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు అభిషేకములు జరుగును. ఉదయం 11 గంటలకు విష్ణు సహస్రనామ పూర్వక సుదర్శన హోమం నిర్వహించడం జరుగుతుంది. వివరములకు సంప్రదించగలరు. శ్రీ సూర్యనారాయణ దేవాలయం, దత్త పీఠం. కర్నూలు-8896123777.


## డాక్టర్ రవి కృష్ణకు జాతీయ ఐఎంఏ ఉత్తమ రాష్ట్ర అధ్యక్ష పురస్కారం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22-ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులుగా ఈ సంవత్సరంలో డాక్టర్ జి.రవికృష్ణ రాష్ట్రంలో నూతనంగా వెయ్యి మంది వైద్యులను ఐఎంఎ సభ్యులుగా చేర్చుకోవడం తద్వారా మొత్తం రాష్ట్ర ఐఎంఎ సభ్యుల సంఖ్య ఇరవై వేలు దాటేలా చేసినందుకు, కొత్తగా ఆరు నూతన శాఖలు ప్రారంభించడంలో, పలు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహించినందుకు,ఐఎంఏ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, వివిధ వైద్య సేవా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించిన దానికి గుర్తింపుగా జాతీయ ఐఎంఏ “ఉత్తమ రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ పురస్కారం” ఢిల్లీలో ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శరద్ కుమార్ అగర్వాల్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ నాయక్ ప్రకటించారు. ఈనెల 27వ తేదీ తిరువనంతపురంలో నిర్వహించనున్న 98 వ జాతీయ ఐఎంఏ సదస్సులో ఈ పురస్కారాన్ని ఇవ్వనున్నారు. డాక్టర్ రవి కృష్ణ కు పురస్కారం ప్రకటించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, సభ్యులు హర్షం ప్రకటించారు.

## ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలి

### అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22 :- ప్రతి సచివాలయం లో 3 నుంచి 5 గంటల వరకు ప్రతి రోజూ స్పందన కార్యక్రమం నిర్వహించాలని అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పేర్కొన్నారు. శుక్రవారం 17 వార్డ్ సచివాలయం ను అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయం నందు పలు రిజిస్టర్లు పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పోస్టర్లు, లబ్దిదారుల యొక్క లిస్టు లు పరిశీలించారు. ప్రజలకు అందించే సర్వీసుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తెల్లవారు జామున పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ



విభారెన్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22-తెల్లవారు జామునే పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పట్టణంలోపారిశుద్ధ్యంమెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్ర త్తలు తీసుకుంటున్నారు. ప్రతివార్డులో పారి శుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగాతీర్చిదిద్దేందుకు దోహదపడు తున్నారు. శుక్రవారం పట్టణం లోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలిం చారు.

## నంద్యాల ఎన్జీఓ కాలనీలో మహిళ దారుణ హత్య

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 22- నంద్యాల పట్టణం లో శుక్రవారం గ్లాడిస్ అనే మహిళ (వృద్ధురాలు) ను ఇంట్లో అత్యంత దారుణంగా గొంతు కోసి హత్య చేసిన దుండగులు. హత్య చేసి కారం పొడి చల్లి ఇంటికి తాళం వేసిన వెళ్ళిన దుండగులు. తెలిసిన వ్యక్తులే హత్య చేశారా, లేక దొంగల పనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు. సంఘటన స్థలనికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నా పోలీసులు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190